ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 01 సెప్టెంబరు, 2024 | పేజీలు : 5

## గడువులోగా సిఎంఆర్ పూర్తి చేయాలి




వివరాలు మెయిన్‌లో...



# పాల పొంగును తలపిస్తున్న కృష్ణమ్మ పరుగులు....

వివరాలు మెయిన్‌లో

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండేలే



ప్రజాపక్షం /నల్లగొండ : రానున్న మూడు రోజులు జిల్లాలో భారీ, అతి భారీ వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో శనివారం ఆయన జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు. జిల్లా కేంద్రం మొదలుకొని గ్రామస్థాయి వరకు అధికారులందరూ కార్యాస్థానంలోనే ఉండాలని, ముందస్తు అనుమతి లేకుండా ఎవరైనా గైర్హాజరైనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకుగాను ముఖ్యమైన కార్యాలయాలైన జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు ,ట్రాన్స్కో, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్,మున్సిపల్, మండల కార్యాలయాలలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని, 24 గంటలు పని చేసే విధంగా సిబ్బందిని నియమించి 3 షిఫ్టులు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లను ప్రజలకు తెలిసే విధంగా మీడియా ద్వారా సమాచారం అందించాలని ఆదేశించారు. అలాగే అన్ని వసతి గృహాలలో వార్డెన్లు హాస్టల్లోనే ఉండాలని, శానిటేషన్ తో పాటు, డ్రింకింగ్ వాటర్, భోజనం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు .వర్షాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఎక్కడైనా అవసరమైన చోట పాఠశాలకు సెలవులు ప్రకటించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర, ఆదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిపి ఓ మురళి, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్,మున్సిపల్ కమిషనర్లు తదితరులు ఉన్నారు..

## ఎమ్మెల్యే వీరేశంను అడ్డుకున్న పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలి



ప్రజాపక్షం/భువనగిరి: దళిత ఎమ్మెల్యే వేముల వీరేశంను అడ్డుకున్న పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. జిల్లా కేంద్రంలో జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ మాట్లాడుతూ నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి భువనగిరికి విచ్చేసిన సందర్భంగా హెలిప్యాడ్ వద్దకు స్వాగతం పలకడానికి వెళుతున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంని పోలీసులు గుర్తుపట్టకపోవడం చాలా సిగ్గుచేటు విషయమని అన్నారు. ప్రజా క్షేత్రంలో ఉంటూ రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా పనిచేస్తు ప్రజలలో ఉండే వ్యక్తి విరేశం అన్నను గుర్తుపట్టకపోవడం చాలా బాధాకర విషయం అన్నారు. ఈ సంఘటనకి సంబంధించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి విషయం మళ్ళీ పునరావతం కావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దీనావత్ రాజేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్, ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి బండారు శివశంకర్ మాదిగ, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రాజు నాయక్, జర్నలిస్ట్ ఫోరం నాయకులు బండారు జగదీశ్వర్, మాదిగ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కనుకుంట్ల రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గవాయిగూడెం లో రుణమాఫీ సర్వే



ప్రజాపక్షం/వేములపల్లి: మండలంలోని బుగ్గబాయి గూడెంలో వ్యవసాయ శాఖ మండల అధికారి బుష్రేద్ మని రుణమాఫీ సర్వే నిర్వహించారు. పంచాయతీ కార్యాలయంలో వ్యవసాయ రుణం మాఫీ కానీ రైతు లందరూ కుటుంబ సభ్యుల వివరాలు దరఖాస్తు ఫారం లో నింపి నేరుగా వ్యవసాయ అధికారికి సమర్పిం చారు, ప్రభుత్వం నిర్దేశించిన రుణమాఫీ కానీ రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు నితిన్ అంబేద్కర్, సంతోష్, రైతులు వెంకటరెడ్డి రఘు మారెడ్డి,రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విద్యుత్ మరమ్మత్తు



ప్రజాపక్షం/చందంపేట: నల్గొండ జిల్లా చందం పేట మండలం చిత్రి యాల గ్రామంలో కురు స్తున్న వర్షానికి చిత్రి యాల, బుడ్డోనితండా, రేకులగడ్డ గ్రామాలకు విద్యుత్ సరఫరా అయ్యే వైర్ తెగడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది ఇట్టి విషయాన్ని చిత్రియాల పరిధిలోని సబ్ స్టేషన్‌లో పనిచే స్తున్న బెజవాడ రమేష్‌కు తెలపడంతో వెంటనే స్పందిం చిన రమేష్ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తెగిన విద్యుత్ వైర్‌ను మరమ్మత్తు చేయడం జరిగింది. దింతో గ్రామస్థులు వర్షంలో కూడా తన విధులను సక్రమంగా నిర్వహించి రమేష్‌ను అభినందించారు.

## 12 గొర్రెలు అపహరణ

ప్రజాపక్షం/మర్రిగూడ: మండలంలోని ఎరుగండ్లపల్లి గ్రామానికి చెందిన మాధగోని జంగయ్య గొర్రెల దొడ్డిలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు 12 గొర్రెలు దొంగిలించి గడియ వేసి వెళ్లిపోయారు తెల్లవా రుజామున జంగయ్య వద్దకు వెళ్లి పరిశీలించి చూశారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి వెంటనే సబ్ ఇన్స్పెక్టర్ కే రంగారెడ్డి విచారణ జరిపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తానన్నారు గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగినవన్నీ జంగయ్య వాపోయాడు గొర్రెల దొంగలను పట్టుకొని తగు న్యాయం చేయాలని పోలీసు వారిని వేడుకున్నారు.

## వేముల శ్రీకాంత్‌రావు మృతి బాధాకరం



ప్రజాపక్షం/డిండి: డిండి మండలం తౌవక్లాపూర్ గ్రామానికి చెందిన వేముల శ్రీకాంత్ రావు మృతి బాధాకరం అని నల్గొండ బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శని వారం తౌవక్లాపూర్ గ్రామంలో శ్రీకాంత్‌రావు కుటుంబ సభ్యులను రవీంద్రకుమార్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శ్రీకాంత్‌రావు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట నాయ కులు బాలయ్య, రాములు, కృష్ణయ్య, రాజు, కృష్ణ, జైపాల్, వెంకటేశ్వర్‌రావు, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అధికారులుగా గుర్తుండి పోవాలి



ప్రజాపక్షం/హాలియా: ప్రభుత్వ శాఖలో పనిచేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించినప్పుడే వారు చిర స్మరణీయులుగా గుర్తుండిపోతారని హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి అన్నారు. హాలియా పోలీస్ స్టేషన్లో కానిస్టే బుల్ గా విధులు నిర్వహిస్తూ శనివారం పదవి విర మణ పొందిన హెడ్ కానిస్టేబుల్ బసవయ్యకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్సై సతీష్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఉద్యోగం చేయడం ఎంతో కష్టతరమైనదని దానిని సమర్థవంతంగా నిర్వహించి ప్రజల మన్న నలు పొందిన వారు ప్రజల మనసుల్లో ఉత్తములుగా గుర్తుండిపోతారని ఆయన చెప్పారు. విధుల్లో ఎన్నో సమస్యలు ఎదురైనప్పటికీ వాటిని ఎదుర్కొని ఉద్యోగం నిర్వర్తించి 32 ఏళ్ల సర్వీస్ అందించిన బస వయ్య అందరికీ ఆదర్శప్రాయుడని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో హాలియా పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న వివిధ స్థాయిల పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చిన ఉద్యోగ ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : వచ్చిన ఉద్యోగ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవి తంలో స్థిరపడాలని జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీ సర్ సామ మాధవరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఉపాధి కార్యాలయంలో మినీజాబ్ మేళ నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దుకు ఉపాధి కల్పనా కార్యాలయం ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. జాబ్‌మే ళాకు నిరుద్యోగ యువత, విద్యార్థుల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. జాబ్‌మేళాలో ఎంపికైన వారికి మంచి వేతనాలు, వసతి ఆయా కంపెనీలు కల్పించే అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మూడు ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరు కాగా 35 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కావడం జరిగింది వారిలో 16మంది ప్రాథ మిక ఎంపిక అయినట్లు ఆయన తెలిపారు. సన్ సాయ్ వేస్టేజ్ సంస్థలో 14 మంది ఉద్యోగం సాధిం చారు. ఉద్యోగం పొందిన వారికి నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కల్పనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ మాస మహాకుంభారాదన మహోత్సవం



ప్రజాపక్షం నల్లగొండ టౌన్ : పట్టణంలోని రామ గిరి శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవస్థానం నందు శ్రావణ మాస అమ్మవారి ఉత్సవ మహోత్సవంలో భాగంగా నేడు బలిహరణ, మహా కుంభరాదన ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఏలి జాల అంజయ్య మాట్లాడుతూ శ్రావణమాసం నెలరో జులుగా ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు బోనాల జాతర నిర్వహించామని. ఈ సందర్భంగా భవాని స్వాములకు, మరియు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి ఆశీ స్సులు పొందార ని వచ్చే నెల నాలుగో తారీఖున అమ్మవారి రథోత్సవం కనుల పండుగగా నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ కవిత, ఆలయ పూజారి అంజయ్య సుమతమ, భవాని స్వాములు, నాగ రాజు, చంద్రకళ, మణికుమార్ పవన్, శివ, శ్రీలత జ్యోతి పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్య బలోపేతంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



ప్రజాపక్షం/కోదాడ: ప్రభుత్వ విద్యారంగ బలో పేతంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని కోదాడ డివిజన్ విద్యాధి కారి సలీం షరీఫ్ అన్నారు. శనివారం పట్ట ణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యా యులుగా పని చేస్తున్న పూర్ణచందర్ రావు ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సన్మాన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 35 సంవత్సరాలుగా పూర్ణ చందర్ రావు ఎంతో అంకితభావంతో క్రమశిక్షణతో వృత్తి ధర్మాన్ని నిర్వహించారని, ఆయన పని చేసిన పాఠశాలల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. ఎంతో మంది విద్యార్థులకు క్రమశిక్షణ, విద్యాబు ద్ధులు నేర్పి ఉన్నత స్థాయిలో ఉండేలా తీర్చిదిద్దార న్నారు. అనంతరం వారి దంపతులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణయ్య, వీరా రెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వర రావు, కె రామిరెడ్డి, నర సింహారావు, శ్రీనివాసరెడ్డి, రాజారాం, శ్రీనివాసు, బోసు, భిక్షం, ప్రతాప్, ఇన్ చార్జీ ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా విద్యుత్ షాక్‌కు గురి కావద్దు



ప్రజాపక్షం/డిండి:వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని డిండి విద్యుత్ శాఖ ఏఈ విజయ్ ప్రకాష్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ తడిసిన కరెంట్ స్తంభాలను ముట్టుకోవద్దని, విద్యుత్ లైన్‌లకు తగులుతున్న చెట్లను ముట్టుకోవద్దని తెలిపారు. ఎక్కడైన విద్యుత్ వైర్లు చెట్లకు తగుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఇంట్లో స్విచ్ బోర్డులను తడిసిన చేతులతో ముట్టుకోవ ద్దని, చిన్న పిల్లలను కరెంట్ వస్తువుల వద్దకు రాకుండా చూసుకో వాలని, ఉతికిన బట్టలను ఇనుప తీగలపై వేయకూడదని సూచిం చారు. ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్లు డ్యామేజ్ అయిన వెంటనే సంబంధిత అధికారి దృష్టికి సమస్యను తీసుకువెళ్ళాలని ప్రజలకు సూచించారు.

## ఉద్యోగ విరమణ సహజం



ప్రజాపక్షం /మర్రిగూడ : ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజ మని ఉద్యోగ బాధ్యతలు నిర్వహించేటప్పుడు అంకితభావంతో పని చేసినప్పుడు మంచి గుర్తింపు వస్తుందని ఉపాధ్యాయ ఎం ఎల్ సి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు .మర్రిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దుమ్మెద బుచ్చయ్య ఉద్యోగ విరమణ అభినందన సన్మానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రభుత్వ బడుల బలుపేతనికి అందరు కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్‌యూటి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,జిల్లా ప్రధానకార్యదర్శి పెరు మాళ్ల వెంకటేశం,జిల్లా కార్యదర్శి క్రిష్ణరెడ్డి,ఉపాధ్యా యులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

## నేటి నుండి జాతీయ పశు గణన

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : దేశవ్యాప్తంగా ప్రతీ 5 ఏళ్లకు ఒక సారి చేపట్టే పెంపుడు జంతువుల పశుగణన సెప్టెంబరు 1 నుండి చేపడుతున్నట్లు జిల్లా పశు వైద్యాధికారి తెలిపారు.పెంపుడు జంతు వులైన ఆవుజాతి, గేదెజాతి, గొర్రెమేకలు, కుక్కలు, పిల్లులు, పందులు, గాడిదలతో పాటూ కోడి బాతుల లెక్కింపు కూడా స్వదేశీ జాతులు విదేశీ జాతుల వివరాలు విడివిడిగా ప్రత్యేకంగా తర్ఫీదు పొందిన పశుసంవర్ధక శాఖ బృందాలు ప్రతీ ఇంటింటికి వెళ్లి ఆన్ లైన్ అప్ లోడింగ్ ద్వారా, 4 నెలల పాటునమోదు చేప డుతున్నట్లు తెలిపారు. జిల్లాలో 848 గ్రామాలు, మున్సిపల్ వార్డులో 156 బృందాలు 57 మంది అధికారుల పర్యవేక్షణలో 120 పశుగణకులు సెప్టెంబరు నుండి డిసెంబరు వరకూ నిర్విరా మంగా పనిచేస్తారని పశుగణన బృందాలు తమ ఇంటికి వచ్చిన పుడు ఖచ్చితమైన వివరాలు తెలియ చేసి ప్రజలందరూ సహకరిం చాలని కోరారు.

## అమ్మకోసం ఒక చెట్టు



ప్రజాపక్షం/తిరుమలగిరి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా అమ్మ కోసం ఒక చెట్టు కార్యక్ర మంలో మండల పరిధిలోని అనంతారం అంగన్వాడీ కేంద్రంలో టీచర్లు మొక్క నాటారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ కుందు కూరు మంగమ్మ మాట్లాడుతూ అమ్మ అంటే ఎంత ఇష్టమో అంతే ప్రేమ చెట్లను పెంచడంపై ప్రతి ఒక్కరు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## పొంగుతున్న వాగులు, కుంటలు



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** రాష్ట్రంలో భారీ వర్షాలతో పొంగుతున్న కృష్ణా, మూసీ సంగమాన్ని శనివారం ఆర్డీవో శ్రీనివాస్‌రావు పరిశీలించారు. తహసీల్దార్ హరిబాబుతో కలిసి కృష్ణా, మూసీ సంగమాన్ని పరిశీలించి మూసి పరివాహక ప్రాంతంలో లోతట్టు ప్రాంత వాసులకు ప్రమాద హెచ్చరికలను జారీ చేశారు. భారీగా కురుసుతన్న వర్షాలకు సంబంధించి మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సహాయం కోరే వారు 08689295001 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు.

## మున్సిపల్ కమిషనర్ బదిలీ



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** సాధారణ బదిలీలో భాగంగా తిరుమలగిరి మున్సిపాలిటి కమిషనర్‌గా రామ దుర్గారెడ్డి హాలియా మున్సిపాలిటికి బదిలీపై వెళ్లారు. కార్యాలయంలో మేనేజర్‌గా పని చేస్తున్న ఎం బుచ్చిబాబు ఇన్‌చార్జీ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. బుచ్చిబాబుకు మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయరాములు, కౌన్సిలర్లు, అధికారులు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** వర్షాలు భారీగా కురుస్తున్నందువలన మండల పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి శనివారం ఒక ప్రకటనలో మండల ప్రజలను కోరారు. వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున ప్రజలు చెరువులు, వాగులను దాటవద్దని అన్నారు. పాత ఇండ్లలో నివాసం ఉండే వారు వెంటనే ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. పశువుల కాపరులు, గొర్రెల కాపరులు వర్షాలు పడేటప్పుడు సురక్షిత ప్రాంతాలలో ఉండాలని అన్నారు. తడిసి ఉన్న విద్యుత్ స్తంభాలను, తెగి వెలాడుతున్న విద్యుత్ వైర్లను ఎట్టిపరిస్థితిలో ముట్టుకోవద్దని అన్నారు. అత్యవసర పనులు ఉంటే తప్ప బయటికి రావద్దని కోరారు. సమస్యలు తలెత్తినట్లయితే డయల్ 100కు ఫోన్ చేయాలని కోరారు.

## పౌర హక్కుల దినోత్సవం




**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వంగాల గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ప్రజలకు పౌర హక్కుల పై అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతలను తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా గ్రామాలలో ఎస్సిలకు జరుగుతున్న అన్యాయాల పట్ల వారిని ఇతర కులాలు ఎటువంటి ఇబ్బందులకు గురిచేయకుండా అవగాహన కల్పించారు. గుడిలో, బడిలో వారిపై ఎలాంటి అంటరాని చర్యలు జరగకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరేష్, ఏఎస్ఐ శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్, పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి రవీంద్ర, కారోబార్ పరుశరాములు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఎడతెరపి లేని వర్షం

### విద్యుత్ కార్యాలయంలో నిలిచిన నీరు



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మిర్యాలగూడ డివిజన్ పరిధిలో రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తుంది. మిర్యాలగూడ పట్టణంలో ఈనెల 30న 66.4మి,మీ, 31న 18.4మి.మీ, దామరచరలలో 19.2మి.మీ, నిడమనూరులో 22.2మి,మీ వర్షాపాతం నమోదైంది. డివిజన్‌లో సుమారు 90 మి.మీ వర్షం నమోదైందన్నారు. శనివారం రాత్రి వరకు వర్షం కురుస్తూనే ఉంది. మిర్యాలగూడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కనే ఉన్న విద్యుత్, పారిశుధ్యం మెరుగుపరిచే మున్సిపల్ కార్యాలయాలు చెరువులను తలపిస్తున్నాయి. చిన్న వర్షం కురిస్తే చాలు కార్యాలయాల ఆవరణలో వర్షపు నీరు నిలవడంతో చెరువులు, కుంటల్లా దర్శనమిస్తున్నాయి. ఎడతెరపి లేకుండా వర్షం కురవడంతో కార్యాలయాల ఆవరణ మొత్తం వర్షపు నీటితో నిండిపోయింది. దీంతో కార్యాలయాల అధికారులు, సిబ్బంది, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల కష్టాలు తీర్చాల్సిన అధికారుల కార్యాలయాలే ఈ విధంగా దర్శనమిస్తుండడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్రీయ పోషణ మాసంను విజయవంతం చేయాలే



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** సెప్టెంబర్ 1 నుండి 30 వరకు రాష్ట్రీయ పోషణ మాసంను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయి ఆదేశించారు.శనివారం నల్లగొండ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ పోషణ మాసం కార్యక్రమాలు నిర్ధేశించబడిన షెడ్యూల్ కార్యక్రమంలో భాగంగా మొదటి వారంలో రక్తహీనత అనే అంశం ఆధారంగా పిల్లల కోసం రక్త హీనత శిబిరాలను ఏర్పాటు చేయాలని, యుక్త వయస్సులో ఉన్న కిశోర బాలికలకు రక్త హీనత శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింద న్నారు.ఆరోగ్య ,విద్యా,మహిళా ,శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు. రెండవ వారంలో గ్రోత్ మానిటరింగ్ ప్రధాన అంశంగా పెరుగుదల పర్యవేక్షణ నిర్వహించి,అతి తీవ్ర లోప పోషణ,తీవ్ర లోప పోషణ పిల్లల యొక్క పర్యవేక్షణ నిర్వహించాలని,3 వ వారం లో అనుబంధ ఆహారం ముఖ్యమైన అంశంగా 6 నెలల లోపు పిల్లలకు తల్లిపాలు ఇవ్వాలని,6 నెలల తర్వాత అనుబంధ పోషకాహారం కొనసాగింపు కార్యక్రమంపై అవగాహన కల్పించాలని, తల్లిపాల యొక్క ప్రాముఖ్యత అవగాహన కుటుంబాలలో కలిగించాలని వివరించారు, అదేవిధంగా 4 వ వారం లో పోషన్ భీ పడాయి భీ ముఖ్యమైన అంశంగా పిల్లల కు పోషణ తో పాటు, విద్య యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని, అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ విద్య ను,లెర్నింగ్ కార్నర్ లను ప్రోత్సహించాలని వివరించారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** రక్తదానం చేసిన వారు ప్రాణదానం చేసిన వారితో సమానమని జిల్లా విద్యాశాఖ అధికారి కె అశోక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డిటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీకాంత్ భట్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధతతో పని చేస్తూనే సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. రక్తదానాల పట్ల ప్రజల్లో ఉన్న అపోహాలను తొలగించి ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. జోరు వాన కురుస్తున్న సుమారు 30 మంది ఉపాధ్యాయులు రక్తదానం చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య, ఆసుపత్రి అధికారులు రాకేష్, ఆర్ఎంఓ ప్రశాంతి, సంధ్య, డాక్టర్ రంగారెడ్డి, లింగపల్లి భద్రయ్య, చామకూరి నర్సయ్య, డిటిఎఫ్ బాధ్యులు బివి రావు, ఎం దశరథ, రామారావు, కె యోగానంద్, రమణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విస్తృతంగా బిజెపి సభ్యత్వ నమోదు చేయాలి



**ప్రజాపక్షం/చండూరు:** భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం ఆదేశాల మేరకు రాబోవు రోజుల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యాక్రమాన్ని ప్రతి బూత్‌లో నిర్వహించాలని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బిజెపి చండూరు మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్, మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు ఆద్వర్యంలో చండూరులో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మనోహర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో చేరడానికి భారతదేశంలోని యువత చాలా ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. ప్రచంచంలోనే పెద్ద పార్టీ అయిన బిజెపి సభ్యత్వం తీసుకోవడానికి ప్రజలు పెద్ద ఎత్తున ఎదురుచూస్తున్నారని , బిజెపి నినాదం ప్రకారం సర్వ వ్యాప్తి , సర్వ స్పర్శి నిస్వార్తిగా తీసుకొని పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి నకిరెకంటి లింగస్వామిగౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు పరచాలి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా ఉన్న సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని తీసుకొచ్చి అమలుపరచాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్ అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం రాత్రి రాత్రి ఒప్పందం చేసుకోని సీపీఎస్‌ను తీసుకొచ్చిందన్నారు. దాంతో లక్షలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిందన్నారు. సీపీఎస్ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కులను పాలకపక్షాలు హరించివేశాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తక్షణమే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను తీసుకురావాలన్నారు. సమావేశంలో మక్లానాయక్, శ్రీనునాయక్, రమేష్‌నాయక్, లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులపై చర్యలు తీసుకోవాలే



**ప్రజాపక్షం/శాలిగౌరారం:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా స్వాగతం పలికేందుకు హెలిప్యాడ్ వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను అక్కడ విధుల్లో ఉన్న పోలీసులు అనుమతించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు వేముల గోపీనాథ్ అన్నారు.ఈ సందర్భంగా శాలిగౌరారం మండల కేంద్రంలో గోపీనాథ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే వేముల వీరేశం. ఒక దళిత ఎమ్మెల్యే అయిన వేముల వీరేశమును అనుమతి లేదంటూ పోలీసులు నిరాకరించడాన్ని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఎమ్మెల్యే పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుకు వెంటనే అక్కడ విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అలాంటి సంఘటనలు ఇకపైన పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## గ్రామాలలో సర్వే

**ప్రజాపక్షం/నాంపల్లి:** రుణమాఫీ పథకంలో భాగంగా రేషన్ కార్డు లేకుండా కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయవలసి ఉన్న రైతుల కోసం శనివారం నుండి మండలంలోని గ్రామాలలో సర్వే చేయడం జరుగుతుందని రుణమాఫీ మండల నోడల్ అధికారి మల్లేష్ తెలిపారు. ఈ సర్వేలో భాగంగా గ్రామంలోని రేషన్ కార్డు లేని ప్రతి ఇంటికి వెళ్ళి వారి వివరాలను సేకరించి వాటిని పోర్టల్‌లో అప్లోడ్ చేయడం జరుగుతుందని అన్నారు. కావాల్సిన పత్రాలు ధృవీకరణ పత్రం, పట్టాదారు పాస్ పుస్తకం, లోన్ అకౌంట్ జీరాక్స్, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు ఉండాలన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన కృపాకర్



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రంలోని బొడ్రాయిబజారులో చిన్న చాయ్ దుకాణం పెట్టుకోని జీవనం సాగిస్తున్న జెల్లా వెంకన్న నాలుగు సంవత్సరాల మానుమరాలు ఆయుశ్రీకు అనారోగ్యంతో బాధపడుతుంది. దీంతో వైద్యులు ఆమె తలకు శాస్త్ర చికిత్స చేయాలని చెప్పడంతో ఆర్థికసాయం కోసం ఎదురుచూస్తున్న ఆ కుటుంబానికి జిల్లా కేంద్రం విద్యానగర్‌లోని ప్రముఖ వ్యాపారస్తులు, జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ శనివారం రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారి తల శాస్త్ర చికిత్సకు ఎక్కువ మొత్తంలో ఖర్చు అవుతునందున మరి కొంత మంది దాతలు సహకరించాలని కోరారు.

## అడ్డగూడూరులో భారీ వర్షం



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** మండలంలో శనివారం భారీ వర్షం కురిసింది. శుక్రవారం రాత్రంతా చినుకులు పడగా శనివారం ఉదయం భారీ వర్షం కురిసింది. రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నెల రోజుల్లో వర్షం లేక పత్తి పంట, వరిపొలాలు, ఎండే దశలో ఈ వర్షం మేలు చేసింది. చెరువు కుంటల్లోకి, బిక్కెరువాగులో చెక్ డాంలోకి వర్షపు నీళ్లు చేరుతున్నాయి. గత దసరాకు ఏరు వచ్చి నీరు బంద్ కావాదంతో ఇప్పటి వరకు ఏటిబోర్లు పోసి భూగర్భజలాలు పడిపోయి బోర్లు వట్టిపోతున్న తరుణంలో ఈభారీ వర్షం రైతులకు ఊరటనిచ్చింది. మంగమ్మగూడెం పరిధిలో ఆర్ అండ్ బి రోడ్డుపై చెట్టు విరిగిపడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## పెద్ద మల్లయ్య కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మంగమ్మగూడెం గ్రామానికి చెందిన కదారి రమేష్ తండ్రి కదారి పెద్ద మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం వారి స్వగ్రామం మంగమ్మగూడెంలో జరిగిన దశదినకర్మ కార్యక్రమానికి మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి హాజరయ్యారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ పాశం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్, సీనియర్ నాయకులు వల్లంబట్ల రవిందర్ రావు, బొమ్మగాని లక్ష్మయ్య, గూడెపు నాగరాజు, మారిశెట్టి మల్లేష్, కన్నె బోయిన లింగస్వామి, వీరయ్య, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ




**ప్రజాపక్షం/మోటకొండూరు:** మోటకొండూరు మండలంలోని మాటూర్‌లో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన మైలారం ఇస్తారి కుటుంబ సభ్యులను ఆ గ్రామ మాజీ సర్పంచ్ జెన్నే సిద్ధులు పరామర్శించి, 50కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అనంతుల లక్ష్మ రెడ్డి, గ్రామ ఉపాధ్యక్షుడు బైరపక శ్రదాక్, అంబాల సోమయ్య గౌడ్, బంద్రు బీర్మల్లయ్య, బొల్లికొండ మతయ్య, ముద్రబోయిన వెంకటేష్ యాదవ్, గణగాని సాయిలు గౌడ్, తాదూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ప్రతిభ చూపిన క్రీడాకారులు అక్టోబర్‌లో హిమాచల్ ప్రదేశ్‌లో జరగనున్న జాతీయ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారని యాదాద్రి జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు కాసుల భాను ప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా బుధవారం పోచంపల్లి మండలం జూలూరు గ్రామంలో శుభం గార్డెన్స్‌లో రెండు రోజులుగా జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ 202425 పోటీలలో 28 వేరు వేరు జిల్లాల నుండి 200 మంది క్రీడాకారులు పాల్గొని తమ అద్భుతమైన ప్రతిభను నైపుణ్యాన్ని చూపారని చెప్పారు. యూత్ బాలికలు, బాలురు సీనియర్ జూనియర్ పురుషులు స్త్రీలు కేటగిరీలలో పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలను రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముఖిరి శృతి ప్రారంభించారు. జాతీయ స్థాయికి క్రీడలకు ఎంపికైన ప్రతిభ కనబరిచిన క్రీడాకారులందరికీ అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయిలో కూడా అద్భుత మైన పనితీరు కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ క్రీడా కారులుగా రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పోటీలకు పూర్తి ప్రోత్సాహం అందించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మండల ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య గౌడ్‌లకు కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీ నాయకులకు క్రీడాభిమానులకు ప్రోత్సాహకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## చేనేత త్రిఫ్టు ఫండ్ నిధులు విడుదల



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు బకాయి పడ్డ చేనేత కార్మికుల త్రిఫ్ట్ పథకం కింద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులను చేనేత పరిశ్రమను ఆదుకొని బ్రతికించి పూర్వవైభవం తేవాలనే సంకల్పంతో రెండు రోజుల క్రితం రూ.90 కోట్ల నిధులను విడుదల చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పక్షపాతి అని నిరూపించిందని చేనేత సీనియర్, కాంగ్రెస్ కీలక నాయకుడు అంకం పాండురంగం శనివారం హర్షం వ్యక్తం చేస్తూ చేనేత పరిశ్రమ పట్ల ప్రత్యేక చొరవ చూపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలకు స్థానిక చేనేత కార్మిక కాంగ్రెస్ నాయకులకు కార్మికుల పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ నిధుల విడుదలతో రాష్ట్రవ్యాప్తంగా 36,133 మంది కార్మికులకు లబ్ది చేకూరుతుందన్నట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు తీవ్ర నష్టం కలిగించి పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోపే ఇంత పెద్ద మొత్తంలో నిధులను కేటాయించి కార్మికులను ఆదుకోనడంలో విజయవంతమైందని రానున్న రోజుల్లో చేనేత పరిశ్రమకు కార్మికులకు పూర్తి అండదండలతో పాటు నకిలీ చీరలు ప్రింటెడ్ చీరలను అరికట్టి ప్రోత్సహించాలని కోరారు.

## అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన భోజనం అందించాలి



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** అంగన్వాడి కేంద్రాల ద్వారా నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి పీడీ కృష్ణవేణి అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన సెక్టార్ సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్యామ్ మ్యామ్ పిల్లలకు సూపర్వైజర్ ఫీడింగ్ ఇవ్వాలని కోరారు. ఫుడ్ సెక్యూరిటీ గురించి, అంగన్వాడి కేంద్రాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. ప్రీ స్కూల్ కార్యక్రమాలు సిలబస్ ప్రకారము జరగాలన్నారు. అంగన్వాడి కేంద్రాలు శుభ్రంగా ఉంచుకోవాలి తెలిపారు. ఈ సమావేశంలో అర్బన్ వన్ సెక్టార్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల కేంద్రంలోని దుర్గానగర్ కాలనీలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి, దుర్గామాత ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను మాజీ జెడ్పిటిసి సహోదారు పసునూరి యుగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పురోహితులు పాల గణపతి శర్మ గాయత్రి హోమం, ఆంజనేయస్వామికి ప్రత్యేక అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యుగేందర్‌రెడ్డి మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండల ప్రజలందరూ శ్రీ ఆంజనేయ, దుర్గామాత ఆశీస్సులతో ఆయురారోగ్యాలు, అష్టాఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని అన్నారు. అనంతరం భక్తులకు యుగేందర్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పొలిశెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, మాజీ ఎంపిటిసి వస్కుల తిరుపతమ్మకాశయ్య, చంద్రమౌళి, మాజీ వార్డు సభ్యులు కొడిదాల వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

### వర్షాల పట్ల అప్రమత్తంగాఉండాలి...

**ప్రజాపక్షం/చందంపేట:** వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చందంపేట తహశీల్దార్ శ్రీనివాస్ శనివారం మండల ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు విస్తారంగా పడుతున్న నేపథ్యంలో ప్రజలు విద్యుత్ స్తంభాలను పట్టుకోవద్దని, విద్యుత్ వైర్ల వద్దకు వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పాత ఇండ్లు ఉన్న వారి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప ఇంటి నుండి బయటికి రావద్దని సూచించారు. గ్రామాలలో చెరువుల వద్దకు పిల్లలు వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు. వర్షాల వలన ఎటువంటి ఇబ్బంది కలిగిన తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్ 8885441588 కు సంప్రదించాలని తెలిపారు.

## మున్సిపాలిటీ కమీషనర్‌గా యం .డి మున్వార్ ఆలీ



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీ నూతన కమీషనర్‌గా యం.డి మున్వార్ ఆలీ శనివారం బాధ్యతలు స్వీకరించారు. చండూరు మున్సిపాలిటీ కమీషనర్‌గా పనిచేస్తున్న ఎస్. వెంకట మణికరణ్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిపోగ హాలియా మున్సిపల్ కమీషనర్‌గా పనిచేస్తున్న మున్వార్ ఆలీ చండూరుకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతన కమీషనర్ మున్వార్ ఆలీ మాట్లాడుతూ చండూరు మున్సిపాలిటీలోని ప్రజాప్రతినిధులు , నాయకులు ,ప్రజలు మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు సహకరించాలని కోరారు.

## రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శనివారం రేణుక ఎల్లమ్మ దేవి కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర స్వామి పూజ, అభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి తలంబ్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారి కల్యాణాన్ని రమణీయంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, రాజీవ్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సుమారు 35 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ వాటర్ మెన్ పల్లెర్ల మారయ్య గుండెపోటుతో మరణించారు. ప్రభుత్వం వెంటనే కుటుంబాన్ని ఆదుకొని ఇన్సూరెన్స్ రూ.ఐదు లక్షలు మంజూరు చేయాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కార్మికులందరికీ రూ.21 వేల వేతనం ఇవ్వాలని ప్రతి కార్మికునికి ఈఎస్ఐ, పిఎఫ్ ఇన్సూరెన్స్ మంజూరు చేయాలని, చనిపోయిన కార్మికులకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.30 వేలు వెంటనే అదే రోజు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం, జిల్లా నాయకులు మధు, లలిత, రాములు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎజెఆర్ ఫౌండేషన్ పెళ్లి కానుక

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన రేపాక ఈశ్వర్, జయమ్మల కుమార్తె కల్పన వివాహం మండల కేంద్రంలోని దోసూరు ప్రతాప్ రెడ్డి గార్డెన్‌లో శనివారం జరగగా పెళ్లి కానుకగా ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆర్థిక సహకారంతో పదివేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, వధూవరుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రానికి చెందిన రాచమల్ల నారాయణ కుమారుడు శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య స్ఫూర్తితో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మృతుని కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహా చారి, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుండెగాని ఐలయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలరాం, తొండల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంటలకు పూర్తి స్థాయిలో నీరు అందిస్తాం



ప్రజాపక్షం/డిండి: డిండి ప్రాజెక్టు ఆయకట్టు కింద సాగవుతున్న పంటలకు ప్రతి ఎకరాకు పంట కాలం పూర్తయ్యే వరకు సాగునీటిని అందిస్తామని రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ తెలిపారు. శనివారం డిండి ప్రాజెక్టులో నీటి మట్టం తగ్గిన విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు(కేఎల్ఐ) ద్వారా డిండి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నింపి పంటలు ఎండిపోకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారని ఎంఎల్ఏ బాలునాయక్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు ఎంఎల్ఏ బాలునాయక్ రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# అభినవ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడుగా జోగు రవీందర్



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: మటన్ కేంద్రంలో అభినవ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జోగు రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన నూతన కార్యవర్గం కమిటీ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడుగా సుంకి సాయికుమార్ ప్రదాన కార్యదర్శిగా వేముల నరేష్ కోశాధికారిగా వల్లాల బాలరాజు సహాయ కార్యదర్శిగా మహేశ్వరం ప్రసాద్ సహాయ కోశాధికారిగా కొయ్యడ లింగస్వామి క్రీడాల కార్యదర్శిగా గుజ్జ పద్మరుషి, సిద్దుల దయాకర్ సాంస్కృతి కార్యదర్శిగా గుండు శ్రీధర్, బిజ్జ బాలకృష్ణ సభ్యులుగా వర్కాల గణేష్ కుమార్, గంజి నర్సింహ, విడెం పవన్ కుమార్, గుమ్మడి రమేష్, రచ్చ శేఖర్, జోగు లక్ష్మీ నారాయణ, గంజి చంద్రశేఖర్, కారంపూడి బాలాజీలు ఎన్నికయ్యారు. కార్యక్రమలకి సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# బస్వాపురం ప్రాజెక్టు తక్షణమే పూర్తి చేయాలి




ప్రజాపక్షం/భువనగిరి: యాదాద్రి భువనగిరి జిల్లాలోని 10 మండలాల్లో 1.88 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించే బస్వాపురం రిజర్వాయర్‌ను తక్షణమే పూర్తి చేయాలని, నిర్వాసితులందరికీ వెంటనే డబ్బులు విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలోని సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు కొండమడుగు నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. తీవ్ర వర్షాభావ, కరువు పీడిత ప్రాంతమైన యాదాద్రి భువనగిరి జిల్లాను సస్యశ్యామలం చేయడానికి గత పాలకులు 11.39 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తున్న బస్వాపురం రిజర్వాయర్ ఏళ్ల గడుస్తున్నా ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజలందరికీ సాగునీరు అందించడానికి తమ భూములను, ఊర్లను, ఆస్తులను సర్వం కోల్పోతూ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఎందుకు పరిహారము చెల్లించి పునరవాసం కల్పించడం లేదని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శివర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



ప్రజాపక్షం/గుండాల: కరీంనగర్ ఎంపి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను శనివారం గుండాల మండల ప్రధాన కార్యదర్శి పింగళి విజయభాస్కర్‌రెడ్డి, ఎన్ఆర్ఐ సమరసింహారెడ్డి, అన్విగ్రూప్ అధినేతలు కిరణ్‌కుమార్‌రెడ్డి, కిషోర్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈసందర్భంగా వారు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కి మండలంలోని పలు సమస్యలను పరిష్కరించి గంగాపురం నుండి గుండాల ఆర్అండ్‌బి రోడ్డును పూర్తి చేసి లో లేవల్ బ్రిడ్జిని పూర్తి చేయాలని, వెల్మజాల నుండి సీతారాంపురం మీదుగా బిటి రోడ్డును ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో 24 గంటల వైద్య సదుపాయాలు కల్పించాలని, మండలంలో పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం నవాబుపేట రిజర్వాయర్ నుండి నిటిని విడుదల చేయాలని కోరిన వెంటనే మంత్రి స్పందించి కలెక్టర్‌కు ఫోన్ ద్వారా సమస్యపై చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగిందని తెలిపారు.

# వర్షాల పట్ల ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలి..



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి: రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నందు వలన గ్రామాలలో ప్రజలకు వర్షాల పట్ల ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని ఎంపిడివో రాంరెడ్డి శనివారం పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఎంపిడివో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు వర్షాల వలన కలిగే ఇబ్బందుల గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో పురాతన మిద్దె ఇండ్లల్లో, పూరి గుడిసెలు, కొట్టాలలో నివాసం ఉంటున్న వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం, డ్రైనేజి సమస్యలు, రోడ్ల వెంట నీరు నిల్వకుండా పారిశుద్ధ్య కార్మికులతో ప్రతి రోజు శుభ్రం చేయించాలన్నారు. డ్రైనేజీల వద్ద మ్యాన్‌హోల్‌లు తెరచి ఉంచకుండా మూసివేయాలని అన్నారు. నీటి సంపులు ఖాళీగా ఉంచకుండా మూతలు ఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపివో నర్సింహారావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లిలో ఐదవ రైతు నేస్తం వార్షిక మహాసభ



ప్రజాపక్షం/తుర్కపల్లి: మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఏర్పాటు చేసిన రైతు నేస్తం పరస్పర సహాయ సహకార పొదుపు పరపతి సంఘం లిమిటెడ్ ఎంఎసిఎస్ ఐదవ వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న యాదగిరిగుట్ట డివిజన్ ఏడీఏ శాంతి నిర్మల పాల్గొని మాట్లాడుతూ రైతు నేస్తం అందిస్తున్న సేవలు అభినందనీయమని ముఖ్యంగా రైతు నేస్తం మార్ట్‌లో అత్యధికులు మహిళలు ఉండడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు రైతు నేస్తంలోని రైతులకు అందించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. రైతు నేస్తం మార్ట్ యొక్క ప్రగతిని చూస్తే మెల్లిమెల్లిగా ఆర్థికంగా నిలదుక్కుకుంటున్నారని తెలుస్తుంది. కానీ ఇంకా రైతు నేస్తం ద్వారా వరి కొనుగోలు కేంద్రాలు లాంటి రైతులకు సంబంధించిన కార్యక్రమాలను రైతులకు సేవలు అందించినట్లు అవుతుందని, ఆర్థికంగా నిలదుకుపోవడానికి అవకాశం కలుగుతుందని జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ అనిల్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షత వహించిన మ్యాక్స్ అధ్యక్షులు ఐనాల చైతన్య పిలుపు సంస్థ వ్యవస్థాపకులు ఎం.జనార్ధన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.అమరేందర్, రైతు నేస్తం కోఆర్డినేటర్ పోతరాజు కృష్ణ, ఏఈఓ పృథ్వి, స్వర్ణభారతి మేనేజర్ జి.లక్ష్మి, కోఆర్డినేటర్ ఫాతిమా, స్వప్న, గ్రామస్థాయి కార్యకర్తలు, రైతు బృందాల సభ్యులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం పెంచాలి



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: వికలాంగుల పెన్షన్లు కేంద్ర ప్రభుత్వం వాటా రూ.5000లకు పెంచాలని అసెంబ్లీ ఎన్నికలు వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎంపీఆ రెడ్డి యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్‌పిఆర్‌డి పిల్లాయిపల్లి గ్రామ కమిటీ సమావేశం శనివారం కాసుల మల్లేశం అధ్యక్షతన జరిగింది. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత వికలాంగులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేయాలని కుట్రలు చేస్తుంది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వికలాంగులపై దాడులు, మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని విమర్శించారు. వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు మినహాయింపు చేయాలనీ నిర్ణయం చేస్తే కోర్ట్ తీర్పుతో వెనక్కి తగ్గింది. ఎంపీ నిధులలో వికలాంగులకు కేటాయించిన నిధులు ఖర్చు చేయలేదని దుయ్యబట్టారు. పెన్షన్ పెంచకుంటే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఆముదాల సుజాత, ఉపాధ్యక్షురాలు జుర్రి పద్మ, కోశాధికారి శ్యామల, సహాయ కార్యదర్శి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# హాలియా మున్సిపల్ కమిషనర్‌గా రామదుర్గా రెడ్డి



ప్రజాపక్షం/ హాలియా: హాలియా మున్సిపల్ నూతన కమిషనర్ గా రామ దుర్గా రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన శనివారం హాలియా మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వచ్చారు. హాలియా మున్సిపల్ కమిషనర్ గా పని చేసిన మున్వర్ అలీ చండూర్ మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వెళ్లారు. శనివారం బాధ్యతలు స్వీకరించిన రామ దుర్గా రెడ్డి మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అందరి సహాయ సహకారాలతో విధులు నిర్వహించి ఉన్నత మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు తన వంతు బాధ్యత తీసుకుంటానని చెప్పారు.

# విద్యార్థులకు నగదు బహుమతి అందజేత



ప్రజాపక్షం/గుర్రంపోడు: మండల కేంద్రానికి చెందిన పట్టాభి రామారావు జ్ఞాపకార్థంగా వారి కుమారుడు వెనేపల్లి నర్సింహారావు శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 20232024 సంవత్సరంలో ప్రతిభ కనబరిచి పాఠశాల మొదటి, రెండవ, మూడవ ర్యాంక్‌లను సాధించిన విద్యార్థులకు రూ. 15వేలు, 12వేలు, 10వేల నగద బహుమతిని అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నోముల యాదగిరి, గ్రామ యువత రవికుమార్, నాగరాజు, రామకృష్ణ, కృష్ణప్రసాద్, సురేష్, రాజశేఖర్, వేణు, ప్రవీణ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు తలలు ఆరు కాళ్లతో గేదె దూడ జననం



ప్రజపక్షం/భూదాన్ పోచంపల్లి: ఇంద్రియాల గ్రామంలో రెండు తలలు ఆరు కాళ్లతో దూడకు జన్మమించిన గేదె సంఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామంలో పెద్దిరెడ్డి బుచ్చయ్య అనే రైతు బర్రె కడుపులో రెండు తలలు ఆరు కాళ్లతో ప్రసవించే సమయంలో పురిటి నొప్పులతో బాధపడుతుంటే వెటర్నిటీ అసిస్టెంట్స్ జమీల్ శ్యామ్ మహేష్, చందు, భారత్ సహకారంతో 5 గంటల పాటు శ్రమించి బర్రెదూడని తీయడం జరిగింది. గేది సురక్షితంగా ఉన్న పుట్టికే దూడ మరణించింది.

# పీఈటీలు లేని హైస్కూల్‌లకు కాంట్రాక్ట్ పీఈటీలను నియమించాలి..

ప్రజాపక్షం/నాంపల్లి: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో చాలా ప్రభుత్వ పాఠశాలలో పీడీ గాని పీఈటీలు లేక విద్యార్థులు క్రీడల్లో వెనుకబడిపోతున్న తరుణంలో ప్రభుత్వం స్పందించి పీఈటీలు లేని పాఠశాలలో కాంట్రాక్ట్ పీఈటీలను నియమించాలని నాంపల్లి పాత తాలుకా స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎం. శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. వీరయ్య తదితరులు పాల్గొన్నారు.